www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

అనుబంధ సంచిక

గురువారం 9, మే 2023 పేజీలు : 4



2లో

## ఘనంగా మంత్రి పొన్నం జన్మదిన వేడుక

పట్టణ అధ్యక్షులు ముద్దం తిరుపతి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం




సింగరేణి ప్రధాన ఆసుపత్రిలో ..

# ఉత్తుత్తి సేవలు

2లో..

- యాజమాన్య ప్రకటనలు ప్రగల్బాలకే పరిమితం
- రోగుల పట్ల కానరాని కారుణ్యం
- ఆసుపత్రిలో కోతుల, కుక్కల సంచారం బజార్‌ను తలపిస్తున్న వైనం....
- ఉత్పత్తి మీద ఉన్న దృష్టి సంక్షేమం పట్ల చూపని యాజమాన్యం : ఏఐటీయూసీ



సింగరేణి ప్రధాన ఆసుపత్రిలో ఉత్తుత్తి సేవలు అందిస్తున్నారని, యాజమాన్య ప్రకటనలు ప్రగల్బాలకే పరిమితమైందని ఏఐటీయూసీ నాయకులు ఆరోపించారు. బుధవారం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియూసి నాయకత్వం కొత్తగూడెం సింగరేణి ప్రాధాన ఆసుపత్రిని సందర్శించడం జరిగింది. ఈసందర్భంగా కార్మిక నేతలు మాట్లాడుతూ.. సింగరేణి ప్రధాని ఆసుపత్రిలో రోగుల సేవలు రోజురోజుకు క్షీణిస్తున్నాయని, యాజమాన్యం సంక్షేమానికి పెద్దపీట వేసామని ప్రకటనలు గుప్పిస్తుందే తప్ప ఎక్కడ పట్టి వెతికిన కానీ కార్మికుల పట్ల రోగులపట్ల సంక్షేమం కాంబడట్లేదని, కార్మికులు తమ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా ఎండనక వాననక అహర్నిశలు కష్టించి తమ రక్తాన్ని చెమటగా మార్చి సింగరేణికి లాభాల సిరులు కురిపిస్తుంటే, యాజమాన్యం కార్మికుల సంక్షేమాన్ని ప్రకటనలకే పరిమితం చేసి కార్మికుల ఆరోగ్యం పట్ల సంక్షేమం పట్ల నిర్లక్ష్యం చూపుతుందని మండిపడ్డారు. కార్మికుడు ఆరోగ్యంగా ఉంటేనే ఉత్పత్తి సాధ్యం అనేది తెలుసుకోవాల్సిన అవసరం యాజమాన్యానికి ఎంతైనా ఉందని, సింగరేణి ప్రధాని ఆసుపత్రిలో రోగులకు సరైన వైద్యం మరియు సౌకర్యాలు అందక నానయాతన పడుతున్నారని, క్యాజువాలిటీలో అత్యవసర చికిత్స కోసం అడ్మిట్ అయ్యే రోగులకు వారు వచ్చిన వాహనం నుండి దిగి డాక్టర్ వద్దకు వెళ్లడానికి కనీసం స్ట్రేచర్, వీల్ చైర్ సౌకర్యం కల్పించడం లేదని క్యాజువాలిటీ అడ్మిట్ అయిన రోగులు, కాలకృత్యాలు లేబరేటరీ శాంపిల్స్ ఇవ్వడానికి స్వీపర్ కూడా అందుబాటులో లేకుండా ఉంది.

భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ అక్షరం న్యూస్

## రైతులకు ఎలాంటి కష్టం రానివ్వం..



- జిల్లా వ్యవసాయ భూములను గోదావరి జలాలతో తడుపుతాం ...
- రఘురాం రెడ్డి భారీ విజయాన్ని కాంక్షిస్తూ.. కిసాన్ కాంగ్రెస్ సమ్మేళనంలో మంత్రి తుమ్మల
- ప్రజా సేవ చేసుకుంటా ఒక్క అవకాశం ఇవ్వండి: రఘురాం రెడ్డి

ఖమ్మం /తల్లాడ (అక్షరంన్యూస్) ఖమ్మం: రాష్ట్రంలోని రైతులెవరికీ కష్టం రానివ్వబోమని, అందుకు తగ్గట్టుగా కాంగ్రెస్ పాలన ఉందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. గురువారం నగరంలోని కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో కిసాన్ కాంగ్రెస్ ఆత్మీయ సమ్మేళనానికి లోక్ సభ అభ్యర్థి రఘురాం రెడ్డితో కలిసి హాజరై ప్రసంగించారు. వందరోజుల పాలనలో ఎంతో చేశామని, ఎన్నికల అనంతరం మిగతా2 లో..

ఆయన గెలుపు ఖాయమే..

## భారీ మెజారిటీ కోసమే ప్రచారం ..

- కేంద్ర మాజీ మంత్రి రేణుక చౌదరి వ్యాఖ్య
- ఖమ్మం పౌరసమితి అధ్యక్షుడు డా. పులిపాటి ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం..



2లో..

ఖమ్మం/ తల్లాడ (అక్షరంన్యూస్): నేను రాజ్యసభ సభ్యురాలిగా ఉన్నా.. నా తమ్ముడు రామసహాయం రఘురామిరెడ్డిని లోక్ సభకు పంపించండి.. ఆయన పార్లమెంటులో అడుగు పెట్టడం ఖాయమే.. మెజారిటీ కోసమే మనందరి తాపత్రయం..” అని కేంద్ర మాజీ మంత్రి, రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి వ్యాఖ్యానించారు. రఘురామిరెడ్డిని ఎంపీగా గెలిపిస్తే జిల్లాలోని ముగ్గురు మంత్రుల సహాయ సహకారాలతో మేమిద్దరం జిల్లాను ప్రత్యేకంగా అభివృద్ధి చేసే గొప్ప అవకాశం కలుగుతుందని చెప్పారు. ఖమ్మం పౌరసమితి అధ్యక్షుడు డాక్టర్ పులిపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో ఆయన నివాసంలో బుధవారం ఖమ్మం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘురామిరెడ్డికి ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

# ఆయన గెలుపు ఖాయమే.. భారీ మెజారిటీ కోసమే ప్రచారం ..

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఖమ్మం ఎంపీ స్థానంలో బిజెపి పోటీ చేయడం శోచనీయమన్నారు. ఆ మతతత్వ పార్టీని అరికట్టకపోతే దేశం ప్రమాదంలో పడుతుందన్నారు. తాజా ఎన్నికల్లో మనం వేసే ఓటు మన భవిష్యత్తును నిర్ణయిస్తుందని ఉద్ఘాటించారు. ఖమ్మం ఎంపీ అభ్యర్థిగా రామసహాయం రఘురామిరెడ్డిని సోనియమ్మ ఆచితూచి ఎంపిక చేశారని తెలిపారు. వందలాది ఎకరాలను దానం చేసిన దాతృత్వం ఆ కుటుంబానికి సొంతమని కొనియాడారు. సురేందర్ రెడ్డి ఎంపీగా, ఎమ్మెల్యేగా పని చేసిన అనుభవం ఉన్న వ్యక్తి అని, ఆయన కుమారుడిగా మన ముందుకు వచ్చిన రఘురాం రెడ్డిని మనందరం ఆదరించి ఢిల్లీ సభకు పంపాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో ప్రధానిగా ఉన్న నరేంద్ర మోడీ హిందూ, ముస్లింల మధ్య చిచ్చు పెడుతున్నారని దుయ్యబట్టారు. ఇలాంటి పాలకుడు దేశాన్ని 10 సంవత్సరాలు పరిపాలించడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. కలియుగం అంటే ఇదేనేమోనని ఎద్దేవా చేశారు. మళ్లీ బిజెపిని అధికారంలోకి తీసుకొస్తే అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మార్చేస్తారని విమర్శించారు. తాజా ఎన్నికల్లో కమ్యూనిస్టు పార్టీలు మన వెంట నడుస్తున్నాయని, కాంగ్రెస్ ను గెలిపించుకుంటే జిల్లాను నలుదిక్కులా అభివృద్ధి చేసుకునే అవకాశం ఏర్పడుతుందని చెప్పారు. ఎన్నో ఏళ్లుగా తనను ఆదరిస్తున్న జిల్లా ప్రజలు ఈసారి నా తమ్ముడు రఘురామిరెడ్డి ని గెలిపించి లోక్ సభకు పంపాలని ఆమె పిలుపునిచ్చారు.

**నామా గెలిస్తే కేంద్రమంత్రి ఎలా అవుతారో..?**

ఖమ్మం ఎంపీ స్థానంలో బీఆర్ఎస్ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థి నామ నాగేశ్వరరావు గెలిస్తే కేంద్ర మంత్రి ఎలా అవుతారో రాష్ట్ర ప్రజలకు కేసిఆర్ స్పష్టత ఇవ్వాలని కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి ప్రశ్నించారు. ఈ మాటల వెనుక ఆ రెండు పార్టీల మధ్య కొనసాగుతున్న రహస్య ఒప్పందం ప్రజలకు తెలిసిపోతుందని పేర్కొన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ శ్రీరాముడిని అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేస్తుందన్నారు. మన భద్రాద్రి రామయ్యను మరిచిన మోడీ కి ఈసారి ఎన్నికల్లో ఆ రాముడే బుద్ధి చెబుతాడని పేర్కొన్నారు. మోడీ ప్రభుత్వ పాలనలో



క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గినా కూడా పెట్రోల్, డీజిల్ ధరలు మాత్రం ఆకాశాన్ని చూస్తున్నాయని విమర్శించారు. రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానన్న ప్రధాని మోడీ 10 ఏళ్ల పాటు ఆ వాగ్దానాన్ని మరిచిపోయారని దుయ్యబట్టారు. రైల్వే స్టేషన్లు, ఎయిర్పోర్టులను ఇంకా మరెన్నో ప్రభుత్వ రంగ సంస్థలను అదాని, అంబానీలకు కట్టబెట్టడం ఒక్కటే మోడీ ముందున్న ఎజెండా అని విమర్శించారు. సీబీఐ వంటి స్వతంత్ర సంస్థలను కూడా మోడీ విచ్చలవిడిగా వాడుకున్నారని పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి దేశాన్ని ప్రమాదంలో పడకుండా కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఖమ్మం ఎంపీగా రేణుక అక్కకు చాలా అవకాశాలు ఈ జిల్లా ప్రజలు ఇచ్చారని, ఈసారి ఆ అవకాశాన్ని తనకు ఇవ్వాలని రఘురామిరెడ్డి విజ్ఞప్తి చేశారు. రేణుక చాలా అగ్రెసివ్ నాయకురాలని, ఆమె దగ్గర తాను క్లాసులు తీసుకుంటానని చెబుతూ నవ్వులు పండించారు.

**ఆ టెంపుల్ లో ఆ కుటుంబం పేరిటే తొలి అర్చన..**

కాంగ్రెస్ అభ్యర్థి రామ సహాయం రఘురామిరెడ్డి స్థానికుడు కాదు అని ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న ప్రచారంలో ఏమాత్రం వాస్తవం లేదని ఖమ్మం పౌర సమితి అధ్యక్షుడు డాక్టర్ పులిపాటి ప్రసాద్ పేర్కొన్నారు. ఖమ్మం నగరంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయంలో రఘురామిరెడ్డి తండ్రి గారైన సురేందర్ రెడ్డి పేరిట ప్రతిరోజు తొలి అర్చన జరుగుతుందని స్పష్టం చేశారు. ఆయన స్థానికుడు కాకపోతే ఆ దేవాలయంలో ప్రతిరోజు అర్చన ఎలా జరుగుతుందని ప్రశ్నించారు. ఆ దేవాలయ వ్యవస్థాపకులు సురేందర్ రెడ్డి అని తెలిపారు. ఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డి పక్కా లోకల్ అని ఉద్ఘాటించారు. పొంగులేటి శ్రీనన్న ఎంపీగా కొనసాగిన ఐదేళ్లలో 50 ఏళ్ల మన్నన పొందారని, ప్రజల గుండెల్లో చిరస్థాయిగా మిగిలిపోయారని పులిపాటి కొనియాడారు. అలాంటి సౌమ్యత కలిగిన వ్యక్తి రఘురామిరెడ్డిని కుల, మత, వర్గ, వర్ణాలకు అతీతంగా ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. రామ సహాయం కుటుంబం యావత్తు నిరుపేదలకు దానధర్మాలు చేయడంలోనే నిమగ్నమయ్యారని తెలిపారు. ఆస్తులను విద్యాలయాలకు దానం చేసిన గొప్ప దాతృత్వం కలిగిన కుటుంబం నుంచి వచ్చిన రఘురాం రెడ్డికి ఎంపీగా పట్టం కట్టడంలో ప్రతి ఒక్కరు నిబద్ధతతో కృషి చేయాలని పిలుపునిచ్చారు.

**పులిపాటి నాకు మూడు దశాబ్దాల సహచరుడు..**

డాక్టర్ పులిపాటి ప్రసాద్ తనకు మూడు దశాబ్దాల సహచరుడని రైతు సంఘం రాష్ట్ర నాయకుడు నలమల వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. విద్యార్థి దశ నుంచి తాము రాజకీయాల్లో కొనసాగుతూ వచ్చామన్నారు. బీఆర్ఎస్ పార్టీలో ప్రాధాన్యత దక్కకపోయినప్పటికీ పులిపాటి ఖమ్మంలో పులిలా బతికాడని కొనియాడారు. ప్రతి మనిషికీ ఒకే జన్మ ఉంటుందని, ఆ జన్మను సార్థకం చేసుకోవడంలోనే వారి గొప్పదనం దాగి ఉంటుందని తెలిపారు. పులిపాటి ప్రసాద్ ప్రధానమంత్రితో సైతం అవార్డులను పొందిన ఘన చరిత్రను కలిగి ఉన్నారని పేర్కొన్నారు. అలాంటి వ్యక్తి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రఘురాంరెడ్డి గెలుపు కోసం ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేయడం గొప్ప పరిణామని తెలిపారు. రఘురాం రెడ్డి నాన్ లోకల్ అంటూ చేస్తున్న ప్రచారంలో ఏమాత్రం వాస్తవం లేదని, ఆయన పక్కా లోకల్ అని పేర్కొన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు ఇచ్చినట్లే ఎంపీ అభ్యర్థి రామ సహాయానికి కూడా భారీ మెజార్టీని అందించి కాంగ్రెస్ కు, ఆ పార్టీ అధినేత్రి సోనియమ్మకు కానుక ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మానుకొండ రాధా కిషోర్, కమ్మజన సేవా సమితి జిల్లా అధ్యక్షుడు ఇ రామారావు, ప్రముఖ న్యాయవాది నిరంజన్ రెడ్డి, జహీర్ అలీ, బేబీ స్వర్ణకుమారి తో పాటు ఖమ్మంలోని ప్రముఖ వైద్యులు, న్యాయవాదులు, వ్యాపారులు సుమారు 6 వందల మంది ఈ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఆత్మీయ సమ్మేళన ఏర్పాట్లను ఖమ్మం పౌర సమితి ఆహ్వాన కమిటీ సభ్యులు నిర్వహించగా, భారీ జన సందోహంతో సభ సక్సెస్ అయినందున డాక్టర్ పులిపాటి వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## సింగరేణి ప్రధాన ఆసుపత్రిలో ఉత్తుత్తి సేవలు



(మొదటి పేజీ తరువాయి)



తాజాగా ఒక రోగి మూత్ర పరీక్ష కొరకు శాంపిల్ తీయడానికి స్వీపర్ లేక రోగి యొక్క అటెండర్ తోనే స్వయంగా మూత్రం సేకరించిన శాంపిల్ను పరీక్ష నిమిత్తం పంపడం ప్రధానాస్పత్రి నిర్వహణ తీరు ఎంత బాగుందో యాజమాన్యం తెలియజేయాలని ,సింగరేణి కాలేజ్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి సెంట్రల్ సెక్రెటరీ వంగా వెంకట్ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. అంతేకాక ఓపి లో పేషెంట్స్ చికిత్స కొరకై వచ్చి గంటల తరబడి క్యూలో మందులు తీసుకోవాల్సి వస్తుందని, సరైన సంఖ్యలో ఫార్మసిస్టులు లేక క్యూలో రోగులు నిల్చోలేక ఇబ్బందులు పడుతున్నారని, ఎండాకాలంలో ఓపిలో రోగులు త్రాగడానికి మంచినీటి సదుపాయం కూడా లేదని, ఆసుపత్రిలో కోతుల, కుక్కల సంచారం బజార్ను తలపిస్తుందని, ఇకపోతే ఐఎంఈ పి ఎం ఈ లకు అన్ని ఏరియాల నుండి కార్మికులు ఫిట్నెస్ కోసం వస్తుంటారని, వారికి ఇక్కడ చుక్కలు కనపడుతున్నాయని, ఇక్కడ సరైన రిపోర్ట్స్ రాక వారిని వారాల తరబడి తిప్పుతూ అవసరం లేకుండా నిమ్స్ మరియు ఇతర కార్పొరేట్ ఆసుపత్రులకు పంపి నరకం చూపిస్తున్నారన్నారు. రోగాలు లేని వారికి రోగాలు ఉన్నాయని తిప్పుతున్నారని, రోగుల బాత్రూమ్స్ యూరినల్స్ పడకలు ఎంతో అపరిశుభ్రంగా ఉండి వాటిని వాడలేని విధంగా తయారయ్యాయని, రిఫరల్ ద్వారా కార్పొరేట్ ఆసుపత్రులకు వెళ్లిన రోగులకు అక్కడి డాక్టర్లు రాసిన మందులు ఇక్కడ ఇవ్వరని, వాటి స్థానంలో సబ్స్టిట్యూట్ మందులు ఇస్తారని, అవి సరిగా పనిచేయక రోగులు ఇబ్బందులు పడుతున్నారని, అవి కూడా నాణ్యతలేని ఎల్వన్లో కొనుగోలు చేసిన మందులని, అదేవిధంగా అంబులెన్సులు అందుబాటులో ఉండవని, ఒక్కో దాంట్లో ఇద్దర్ని పంపుతున్నారని, ఉన్నవాటికి ఏసీ సౌకర్యం లేక రోగులు అవస్థలు పడుతున్నారని. పర్మనెంట్ డాక్టర్ల స్థానంలో కాంట్రాక్ట్ డాక్టర్లు పనిచేస్తున్నారని, వారు రోగుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఇన్ని దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న ప్రధానాస్పత్రి కార్మికులకు వారి కుటుంబాలకు రిటైర్డ్ ఉద్యోగస్తులకు ఏం భరోసా ఇస్తుందని వంగా వెంకట్ యాజమాన్యాన్ని ప్రశ్నించారు. వేలకోట్ల రూపాయలు లాభాలు కూడ పెడుతున్న కార్మికులకు ఆసుపత్రిలో సరైన వైద్యం అందించాలని మరియు పూర్తిస్థాయిలో సిబ్బందిని నియమించాలని ఆయన యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఆసుపత్రిలో సేవలను మెరుగుపరచకపోతే తొందర్లోనే ఒక ప్రణాళికను రూపొందించి పెద్ద ఎత్తున అన్ని ఏరియాలో ఆందోళనలు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఆసుపత్రిని సందర్శించిన వారిలో కొత్తగూడెం ఏరియా సెక్రటరీ వి మల్లికార్జునరావు, శ్రీనివాస్, క్రిస్టఫర్, తోటరాజు, లక్ష్మీనారాయణ, రత్నం, శాంతి కుమార్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా మంత్రి పొన్నం జన్మదిన వేడుక

**చొప్పదండి/ కరీంనగర్ (అక్షరం న్యూస్ ):** మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ జన్మదిన సందర్భంగా చొప్పదండి పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు చేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ భూమారెడ్డి, పట్టణ అధ్యక్షులు ముద్ద%శీ% తిరుపతి గౌడ్ లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఈరోజు గౌరవ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గారి జన్మదిన సందర్భంగా చొప్పదండి మండల పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు జరపడం జరిగింది. మునిసిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ భూమారెడ్డి మండల అధ్యక్షుడు పట్టణ అధ్యక్షులు ముద్ద%శీ% తిరుపతి గౌడ్ , కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులకు ఎలాంటి కష్టం రానివ్వం..

(మొదటి పేజీ తరువాయి)

అభివృద్ధిని నిర్విరామంగా కొనసాగిస్తామని అన్నారు. రైతు దిగాలుగా ఉండకూడదని బీమా సదుపాయం కల్పించామని, తడిసిన ధాన్యాన్ని కొని అండగా నిలుస్తామని చెప్పారు. బడ్జెట్ సమావేశాల తర్వాత అధిక ప్రాధాన్య%శీ% ఇచ్చి.. అన్ని రకాలుగా ఆదుకుంటామని అన్నారు. సకాలంలో నాణ్యమైన విత్తనాలు అందజేస్తామని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం లో మాదిరిగా లోపాలు జరగకుండా పర్యవేక్షిస్తామని తెలిపారు. పామాయిల్ పంటను ప్రోత్సహించి.. అధిక లాభాలు పొందేలా చూస్తామన్నారు. వైరా, లంకా సాగర్ ప్రాజెక్టులను గోదావరి జలాలతో నింపుదామని, జిల్లా సాగుభూములు అన్నిటిని తడుపుతామని ప్రకటించారు.

**సమయం తక్కువగా ఉంది మిత్రులారా..**

అంతా గ్రామ గ్రామాన ముమ్మర ప్రచారం చేసి, రఘురాం రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని మంత్రి తుమ్మల కోరారు. ప్రజాసేవ కోసమే వచ్చా..: జిల్లా ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతోనే ఎంపీగా పోటీ చేస్తున్నానని, అందరూ ఒక అవకాశం ఇచ్చి గెలిపించాలని కాంగ్రెస్ లోక్ సభ అభ్యర్థి రఘురాంరెడ్డి విజ్ఞప్తి చేశారు. జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు, రాజ్యసభ సభ్యురాలి పర్యవేక్షణలో పనిచేస్తానని అన్నారు. కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్ అధ్యక్షతన.. జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, సీనియర్ నాయకురాలు మద్దినేని స్వర్ణకుమారి, టీపీసీసీ నేత మద్ది శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు దొబ్బల సౌజన్య, కాంగ్రెస్ నాయకులు నల్లమల వెంకటేశ్వరరావు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చేతి గుర్తుకు ఓటు వేసి తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియాగాంధీ రుణం తీర్చుకోవాలి

**- మూల ప్రేమ్ సాగర్ రెడ్డి**



**ఓదెల/ పెద్దపల్లి మే 08(అక్షరం న్యూస్) :** ఓదెల మండలంలోని లంబాడి తండ గ్రామంలో బుధవారం ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆదేశాల మేరకు పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి ఈ నేపథ్యంలో మాట్లాడుతూ..తెలంగాణ ఇచ్చిన శ్రీమతి సోనియా గాంధీ కేంద్రంలో రాహుల్ ప్రధానమంత్రి చేస్తే ఐదు పథకాలను ప్రవేశపెట్టడం జరుగుతుంది అన్నారు.స్వామినాథన్ కమిటీ ప్రకారం అన్ని పంటలకు మద్దతు ధర, ఉపాధి హామీ కూలీలకు రూపాయలు 400 , ప్రతి తెల్ల రేషన్ కార్డు ఉన్న మహిళకు లక్ష రూపాయలు, సంవత్సరముకు 30 లక్షల ఉద్యోగాలు, రాజీవ్ ఆరోగ్యశ్రీ 25 లక్షలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఇండ్లు లేని వారందరికీ జూన్ 15 నుంచి ఇందిరమ్మ ఇండ్లకు ఐదు లక్షలు ఇవ్వడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ ఆళ్ళ సుమన్ రెడ్డి. నిమ్మ నాయక్ సింగిల్ విండో డైరెక్టర్ గుగులోతు పర్సినాయక్.మాజీ ఎంపీటీసీ ముజ్జాల రాజేశం . లింగేష్.కాంగ్రెస్ నాయకులు. గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వంశీని గెలిపించండి: ఐలయ్య యాదవ్



**ఓదెల /పెద్దపల్లి మే 08(అక్షరం న్యూస్):** బుధవారం ఓదెల మండలం కొలనూర్ గ్రామ సమీపంలో వ్యవసాయ కూలీల దగ్గరికి వెళ్లి రానున్న పార్లమెంటు ఎన్నికల్లో పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ మాజీ కేంద్ర మంత్రి. స్వర్గీయ గుడిసెల వెంకటస్వామి మనమడు కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ చేతి గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరిన పెద్దపెల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ మరియు మాజీ సింగిల్ విండో చైర్మన్ గోపు నారాయణ రెడ్డి. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ విజయరామన రావు నాయకత్వంలో ఎ గ్రామానికి వెళ్లిన ప్రజలు మరోసారి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నాం న్నారని అన్నారు .ఈ కార్యక్రమంలో అమ్ముల మల్లయ్య , గాజుల శివశంకర్ , గడ్డం బన్నీ కాసారపు శ్రీనివాస్ గౌడ్ , కందుల సదాశివ్ , కందుల అశోక్ , గుండేటి శ్రీకాంత్ , జంగం కొమురయ్య , సుధాకర్ , మహిళలతో తదితరులు పాల్గొన్నారు.

## గూడూరుపాడులో కదం తొక్కిన కామ్రేడ్స్

**- దేశంలో అత్యంత ప్రమాదకరమైన వ్యక్తి మోదీ అని విమర్శ**
**- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సిద్ధినేని కర్ణ కుమార్**





**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ /మే 8/ అక్షరం న్యూస్ :** ఖమ్మం రూరల్ మండలం గూడూరు పాడు గ్రామంలో బుధవారం ఖమ్మంలోక్ సభ అభ్యర్థి రఘురాం రెడ్డి గెలిపించాలని ఇంటింటికి తిరుగుతూ ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సిద్ధినేని కర్ణ కుమార్ మాట్లాడుతూ రఘురాం రెడ్డి గెలుపు తధ్యమని. మతోన్మాద బిజెపిని ఓడించడమే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. మతంపేరుతో దేశాన్ని విచ్చినం చేస్తున్నారని రాజ్యాంగాన్ని మార్చబోతున్నామని చెబుతున్న బిజెపి ముస్లింల రిజర్వేషన్లు ఎలా రద్దు చేస్తుందని ప్రశ్నించారు. కెసిఆర్ ప్రజాస్వామ్యాన్ని ఉద్యమకారులను గొంతు నొక్కారని తెలిపారు.

## ఖమ్మం జిల్లా అభివృద్ధి చెందాలంటే రఘురామిరెడ్డిని ఎంపీగా గెలిపించాలి...

**- హస్తం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థిస్తూ గడపగడపకు ప్రచారం...**



**ఖమ్మం/తల్లాడ మే 8 (అక్షరంన్యూస్):** ఖమ్మం పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రఘురామిరెడ్డి గెలుపే లక్ష్యంగా వితృత ప్రచారం తెలగవరం గ్రామంలో నిర్వహించారు. సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్ ఆదేశానుసారం, అడపా అనిల్ ఆధ్వర్యంలో రామ సాయం రఘురామరెడ్డి విజయాన్ని ఆకాంక్షిస్తూ తల్లాడ, మండలం తెలగవరం గ్రామంలో గడపగడపకు వెళుతూ కాంగ్రెస్ పార్టీ కరపత్రాలను పంపిణీ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి రఘురాం రెడ్డి కి హస్తం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, శ్రీనివాసరావు, నరసింహారావు, కాళోజి, వెంకటేశ్వరరావు, ప్రకాష్, మస్తాన్, అచ్చారావు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌కు మరో రెండు రోజుల గడువు పొడిగింపు



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/మే8/అక్షరం న్యూస్:** ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది ఈనెల10వ తేదీ వరకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేం దుకు అవకాశం కల్పించినట్లు ఎల్లారెడ్డి త హసిల్దార్ మహేందర్ కుమార్ తెలిపారు బుధవారం ఆయన పత్రికా ప్రకటన విడుద ల చేస్తూ ఎల్లారెడ్డి ఓటింగ్ ఫెసిలిటీ సెంటర్ తాసిల్దార్ కార్యాలయంలో ఎలక్షన్కమిషన్ ఆఫ్ ఇండియా ఆదేశాల ప్రకారం తేదీ 4-5-2024 నుండి 8-5-2024 వరకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగిం చుకునే అవకాశం ఉండగా దానిని పొడిగి స్తూ10వ తేదీ వరకు ఉద్యోగులు తమ ఓ టు హక్కును వినియోగించుకునే అవకా శం కల్పించినట్లు తెలిపారు 1207 మంది ఉద్యోగులకు గాను8-5-2024 బుధవారం వరకు 1040 మంది ఉద్యోగులుపోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగిం చుకున్నారని ఇంకా 167 మంది ఉద్యోగు లు తమ ఓటు హక్కును వినియోగించా ల్సి ఉందని పొడిగించిన రెండు రోజుల వ్య వధిని ఉద్యోగులు సద్వినియోగం చేసుకో వాలని ఆయన సూచించారు.

# నేతల ఇళ్లకు వెళుతూ..సమావేశాలు నిర్వహిస్తూ..





**- కాంగ్రెస్ అభ్యర్థి రఘురాం రెడ్డి విస్తృత ప్రచారం**
**- రేణుక చౌదరి తో ఆత్మీయ భేటీ, పులిపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో సమ్మేళనం**

**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ /మే 8/అక్షరం న్యూస్ :** కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామ సహాయం రఘురాంరెడ్డి బుధవారం నగరంలో విస్తృత ప్రచారం చేశారు. అందులో భాగంగా రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి నివాసానికి వెళ్లి.. మర్యాద పూర్వకంగా కలిశారు. ప్రస్తుతం కొనసాగుతున్న ప్రచార సరళి పై చర్చించారు. విశ్రాంత ఉద్యోగి ఇంట అల్పాహారం. రాధాకృష్ణ నగర్ లో రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి రాందాస్ కృష్ణమూర్తి నివాసానికి రఘురాం రెడ్డి వెళ్లి.. ఆప్యాయంగా పలకరించారు. ఉదయం వారి ఇంట అల్పాహారం స్వీకరించారు. పులిపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో.. ఖమ్మం పౌర సమితి ఆత్మీయ సమ్మేళనానికి రామ సహాయం రఘురాం రెడ్డి హాజరై.. రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరితో కలిసి ప్రసంగించారు. సంఘం కార్యకలాపాలకు అన్ని విధాలుగా సహకరిస్తామని తెలిపారు. తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమాల్లోమాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు మద్దినేని స్వర్ణకుమారి ముదిరెడ్డి నిరంజన్ రెడ్డి నాయకులు నల్లమల వెంకటేశ్వరరావు, ఎర్నేని రామారావు పౌరసమితి ఆహ్వాన సంఘం బాధ్యులు, పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులకు అండగా ఉంటాం..

**- కైకొండాయిగూడెం ఆత్మీయ సమ్మేళనంలో రఘురాం రెడ్డి**
**- కేంద్రంలో కాంగ్రెస్ రావాల్సిన ఆవశ్యకతను ప్రజలకు వివరించండి: ప్రసాద్ రెడ్డి**



**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ /మే 8/ అక్షరం న్యూస్ :** నాడు ఎన్నో త్యాగాలు చేసి, తెలంగాణ సాధనకు కృషి చేసిన పోరాట యోధులందరికీ అండగా ఉంటామని కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు. బుధవారం కైకొండాయిగూడెం వద్ద నిర్వహించిన ఉద్యమ యోధుల ఆత్మీయ సమ్మేళన%శీ%లో కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డితో కలిసి ప్రసంగించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యమకారుల సంక్షేమాన్ని విస్మరించిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో అన్ని రకాల సంక్షేమ ఫలాలు అందేలా చూస్తామని అభయమిచ్చారు. మీ సేవలు అమూల్యం: పొంగులేటి ప్రసాద్ రెడ్డి ప్రస్తుతం ప్రజాస్వామ్యాన్ని కాపాడుకునేందుకు జరుగుతున్న ఈ ఎన్నికల్లో తెలంగాణ ఉద్యమకారుల పాత్ర ఎంతో కీలకమైందని కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి అన్నారు. రాహుల్ గాంధీని ప్రధాని చేసుకుందామని పల్లె పల్లెనా ప్రచారం చేయాలని, రఘురాం రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కేవీ. కృష్ణా రావు ఉద్యమకారులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 15వ తేదీన రైతు రుణ మాఫీ

**- ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**
**- కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ తరుపున ప్రచారం చేపట్టిన ఎమ్మెల్యే**



**పెద్దపల్లి ప్రతినిధి మే 8 అక్షరం న్యూస్:** పెద్దపల్లి మండలంలోని గుర్రాంపల్లి, మారేడుగొండ, దావన్నపల్లి గ్రామాలలో మరియు పెద్దపల్లి పట్టణంలోని 15,16,17 వ (చందపల్లి) వార్డుల్లో మరియు 13,14,32,33 వార్డుల్లో బుధవారం రోజున సాయంత్రం పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీఅభ్యర్థి గడ్డం వంశీకృష్ణ ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావుఎన్నికల ప్రచారం నిర్వహించారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు గారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికలలో హామీ ఇచ్చిన గ్యారంటీ పథకాలను చిత్త శుద్ధితో అమలు చేస్తుందో ఈ పార్లమెంటు ఎన్నికలలో శ్రీమతి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ గారు మన కోసం 5 న్యాయ గ్యారంటీలను ప్రవేశపెట్టారని వాటిని కూడా కేంద్రంలో మన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక తప్పకుండా అమలు చేస్తుంది అని అన్నారు. పదేళ్లు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం గాని, రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతితో, అధిక ధరలతో మరియు నిరుద్యోగంతో ప్రజలను మోసం చేశాయని విమర్శించారు. మన పెద్దపల్లి నియోజకవర్గంలో మరియు పార్లమెంటు పరిధిలో గడ్డం వంశీ కృష్ణను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలందరి కోరారు. మళ్ళీ తిరిగి సంతోష వంతమైన ఇందిరమ్మ రాజ్యం రావాలంటే మే 13వ తేదీన హస్తం గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. తెలంగాణ రాష్ట్రంలో ఈ బిఆర్ఎస్ పార్టీ అధికారంలో రైతులందరిని తరుగు, తాలు పేరిట నట్టేట ముంచారని కానీ మన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక తరుగు పేరిట నిలువు దోపిడీ అనేది లేకుండా, వడ్ల కటింగ్ లేకుండా రైతులందరికీ మేలు చేశామని ఈ సందర్భంగా తెలియజేశారు. బి.ఆర్.ఎస్ మరియు బిజెపి పార్టీల వారికి ప్రజలందరూ మే 13వ తేదిన ఓటు అనే ఆయుధంతో తగిన బుద్ధి చెప్తాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో కడార్ల శ్రీనివాస్, యాట దివ్య రెడ్డి, సుధాకర్ రెడ్డి, ఆరే సంతోష్, భూషణవేణి సురేష్ గౌడ్, అర్నకొండ రాజు, సంపత్, భూతగడ్డ సంపత్, నేతెట్ల కుమార్, గంగుల వెంకటేష్, నాంశాని శ్రీనివాస్, పాగల సోని శ్రీకాంత్, బొద్దుపల్లి శ్రీనివాస్, సయ్యద్ మస్రత్, బొంకూరి అవినాష్, బొద్దుపల్లి జగదీష్, తిరుమల్ రావు, అశ్లాం, అజ్గర్, తూముల మహేష్ , బొక్కల సంతోష్, కోదాడి భాస్కర్, మసూద్, నదీమ్, కుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ వస్తేనే దేశాభివృద్ధి..

**- బీజేపీ రాష్ట్ర నాయకుడు చీకోటి ప్రవీణ్**



**మెదక్ బ్యూరో, హత్నూర, మే 09(అక్షరం న్యూస్):** కేంద్రంలో బీజేపీ ప్రభుత్వంతోనే దేశ రక్షణ సాధ్యమని బీజేపీ రాష్ట్ర నాయకుడు చీకోటి ప్రవీణ్ అన్నారు. బుధవారం రాత్రి సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం దౌల్తాబాద్‌లో బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్‌రావుకు మద్దతుగా రోడ్ షో నిర్వహించి, కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా చీకోటి ప్రవీణ్ మాట్లాడుతూ దేశాన్ని దోచుకొని ఇతర దేశాలకు తాకట్టు పెట్టిన కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. శత్రు దేశాలతో కుమ్ముక్కై దేశాన్ని విచ్ఛిన్నం చేసిన కాంగ్రెస్ పార్టీ నేడు మళ్లీ దేశాన్ని దోచుకునేందుకు వస్తున్నారని ప్రజలు తస్మాత్ జాగ్రత్త అన్నారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే దేశం రక్షణ కరువుతుందన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో అభివృద్ధి జరగలేదు. కానీ రాష్ట్రం దివాలా తీసిందనిఅన్నారు. లిక్కర్ స్కామ్‌లో ఎమ్మెల్సీ కవిత జైల్లో పెట్టిన ఇంకా బీఆర్ఎస్ నాయకులు మారడం లేదన్నారు. దేశం అభివృద్ధి చెందాలంటే నరేంద్ర మోదీ శ్రీరామరక్ష అన్నారు. హిందూ ధర్మాన్ని కాపాడాలంటే బీజేపీతోనే సాధ్యమన్నారు. మూడోసారి నరేంద్ర మోదీ ప్రధాని కావడం ఖాయమని, ఇందులో మెదక్ ఎంపీ అభ్యర్థి రఘునందన్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. అయోధ్య శ్రీరామ మందర నిర్మాణం మోదీతోనే సాధ్యమైందన్నారు. కేసీఆర్, రేవంత్‌రెడ్డి ఇద్దరు తోడు దొంగలే అని బీజేపీ రాష్ట్ర కమిటీ సభ్యుడు మురళీధర్‌యాదవ్, రఘువీ రారెడ్డిలు అన్నారు. బీజేపీ కార్యకర్తలు ఐదు రోజులు కష్టపడి దేశ సంరక్షణ కోసం కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బిట్ల మహేష్, పార్టీ మండల శాఖ అధ్యక్షుడు నాగప్రభుగౌడ్, నియోజకవర్గ అధ్యక్షుడు రమణారావు, మండల ఎన్నికల ఇన్‌చార్జి సంఘసాని సురేష్, నాయకులు రాజేందర్, సతీష్ యాదవ్, నవీన్‌తో పాటు మండలంలోని పలు గ్రామాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చేవెళ్ల ఎంపీగా కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించాలి

**- కోట పవన్**



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మే 08/ అక్షరం న్యూస్ :** చేవెళ్ల పార్లమెంట్ ఎంపీగా బీఆర్ ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు ఖాయమని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ మార్కండేయనగర్, నవోదయ యూత్ అధ్యక్షుడు కోట పవన్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికలు దగ్గర పాడుతుండడంతో ప్రచారం జోరుగా కొనసాగించారు. ఈ సందర్భంగా చేవెళ్ల టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ కి మద్దతుగా మైలార్ దేవ్ పల్లి డివిజన్ మార్కండేయ నగర్ నవోదయ యూత్ అధ్యక్షుడు కోట పవన్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ ఎస్ పార్టీ హయాంలోనే అభివృద్ధి సాధ్యమైందన్నారు. ప్రజలు కాంగ్రెస్ ను గెలిపించాక పునరాలోచనలో పడ్డారని, ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ ఎస్‌ను భారీ మెజారిటీతో గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సురేష్, మల్లేష్, చిన్న భాయ్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ చట్టానికి తూట్లు పొడుస్తున్న బిజెపిని ఓడించాలి

**- డిహెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు కొమ్ము భరత్**



**నాగర్ కర్నూల్ మే 8(అక్షరం న్యూస్):** వామపక్షాల పోరాటాల ఫలితంగా వచ్చినటువంటి ఉపాధి హామీ చట్టానికి కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తూట్లు పొడుస్తుందని నిధులను తగ్గిస్తూ చట్టాన్ని పూర్తిగా ఎత్తేసే కుట్రలు పన్నుతుందని అందుకే వచ్చే పార్లమెంటు ఎన్నికలలో కూలీలకు వరం లాంటి ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకోవడం కోసం బిజెపిని ఓడించడం లక్ష్యంగా ప్రజలు కూలీలు రైతులు అన్ని వర్గాల వారు సిద్ధంగా ఉండాలని దళిత హక్కుల పోరాట సమితి ( డి హెచ్ పి ఎస్) జిల్లా అధ్యక్షులు కొమ్ము భరత్ పిలుపునిచ్చారు. బుధవారం తాడూరు మండలం అంతారం గ్రామంలో చెరువులు పూడికతీత పనులలో ఉన్న కూలీల దగ్గరికి ఆయన వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకుని అనంతరం వారిని ఉద్దేశించి మాట్లాడారు. స్వతంత్రానికి పూర్వం ఏనాడు కూలీలకు తమ సొంత గ్రామాలలో వ్యవసాయ పనులు లేని సమయంలో పనులు లేక బ్రతుకుతెరువు కోసం సుదూర ప్రాంతాలకు వలసలు వెళ్లేవారు వామపక్షాల పోరాటాల ఫలితంగా 2005 లో యుపిఎ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టం ప్రవేశ పెట్టిందని దీంతో వలసలు ఆగిపోయి ఉన్న ఊరిలో నే పనులు చేసుకుని జీవనం సాగిస్తున్నారని ఆయన తెలిపారు అధికారుల పర్యవేక్షణ సక్రమంగా లేకపోవడం వలన కేంద్రం నిధులు సరైన సమయంలో విడుదల కాక కూలీలు పనులు చేసి వారాలు నెలలు గడుస్తున్న వేతనాలు అందక తీవ్ర ఇబ్బందులను ఇక్కట్లను ఎదుర్కొంటున్నారని ఆయన విమర్శించారు .చట్ట ప్రకారం నీళ్లు, పనిముట్ల . కూలీ డబ్బులు చెల్లించాల్సి ఉన్న పట్టించుకోవడం లేదు. పనిముట్లు పారా గడ్డపార తట్ట ఇవ్వాల్సి ఉన్న ఎక్కడ ఇచ్చిన దాఖలాలు లేవు అని ఆయన ఆరోపించారు. ఎండాకాలంలో తీవ్రమైన ఎండలు ఉన్నందున వేసవి కాల అలవెన్స్ 30 శాతం ఇవ్వాల్సి ఉంది కానీ ఎక్కడా ఇస్తున్న పరిస్థితి లేదు. కూలి డబ్బులు కూడా సక్రమంగా ఇవ్వడం లేదు. పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరల ప్రకారం రోజు కూలి 600 ఇవ్వాలని, ప్రతి కుటుంబానికి రెండు వందల రోజుల పని దినాలు కల్పించాలని, కచ్చితంగా 14 రోజులకు ఒకసారి కూలీలకు వేతనాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఫ్లే స్లీప్పులు కూడా సరిగా ఇవ్వకుండా కనీసం పంపిణీ కూడా చేయకుండా కూలీలను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఉపాధి హామీ చట్టం ఎవరి దయాదాక్షిణ్యలతో రాలేదని అచ్చంగా కూలీలు పోరాడి 20005లో యూపీఏ వన్ ప్రభుత్వంలో వామపక్షాలు క్రియాశీలకంగా ఉండి ఒత్తిడి తెచ్చినందువలన వారి ఉద్యమాల వలన చట్టం వచ్చిందన్నారు. మండల అధికారులు డి ఆర్ డి ఏ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణలు జరపాలని పని ప్రదేశాలను సందర్శించాలని ఆయన కోరారు. నెలలు వారాలు గడిచిన కూలీలకు వేతనాలు చెల్లించకుండా ఇబ్బందులకు గురిచేస్తే డిహెచ్పిఎస్ ఆధ్వర్యంలో ఎంపీడీవో ఆఫీస్ ను దిగ్బంధిస్తామని ఆయన తక్షణం కూలీలకు వేతనాలను చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాములు, నాయకులు శంకర్, డి హెచ్ పి ఎస్ నాయకులు రాము, మైసన్న, లక్ష్మయ్య, బంగారయ్య, కూలీలు వెంకటయ్య, కృష్ణయ్య, బాలయ్య, హనుమంతు, జ్యోతి, అలివేల, సుగుణమ్మ, సునీత, బాలమణి తదితరులు కూలీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సీనియర్ నాయకుడు పడమటి శ్రీధర్‌రెడ్డి

**- ప్రజలు తిరిగి బీఆర్ ఎస్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారు : రంగారెడ్డి జిల్లా సీనియర్ నాయకుడు పడమటి శ్రీధర్ రెడ్డి**



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మే 08/ అక్షరం న్యూస్ :** ప్రజలు తిరిగి బీఆర్ ఎస్ పార్టీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని రంగారెడ్డి జిల్లా సీనియర్ నాయకుడు పడమటి శ్రీధర్ రెడ్డి అన్నారు. బుధవారం చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ కు మద్దతుగా శివరాంపల్లిలో ప్రచారంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు కాంగ్రెస్, బీజేపీలను నమ్మడం లేదన్నారు. మెల్లమెల్లగా కాంగ్రెస్ చేసిన మోసాన్ని ప్రజలు అర్థం చేసుకుంటున్నారని, రాష్ట్రంలో బీఆర్ ఎస్ అత్యధిక స్థానాలు గెలుపొందడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎం ప్రభాకర్ రెడ్డి, జీవందాస్, డి రమేష్, పి మోహన్ రావు, స్వప్న గౌడ్, దేవేందర్, రామకృష్ణ, శ్రీనివాస్ గౌడ్, బాబు, సామల సత్యనారాయణ, వినోద్ గౌడ్, శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకుల ఇంటింటి ప్రచారం



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/మే 8/అక్షరం న్యూస్:** ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధిలోని 2, 5వ మునిసిపల్ వార్డులలో బిజెపి నాయ కులు బుధవారం ఇంటింటి ప్రచారాన్ని ని ర్వహించారు ఈ సందర్భంగా వారు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకా ల గురించి ప్రజలకు వివరించారు బిజెపికి ఓటు వేసి జహీరాబాద్ బిజెపి ఎంపీ అభ్య ర్థి బీబీ పాటిల్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు మర్రి బాలకిషన్ పట్టణ అధ్యక్షుడు సతీష్ బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు శంకర్ ఓబిసి నాయకులు శివ రమేష్ సత్యం సీనియర్ నాయకులు గణేష్ యాదగిరి బాలయ్య ప్యాలాల రాములు కాశీనాథ్ పండరి శ్రీను గజానంద్ తదితరు లు పాల్గొన్నారు.

## సెషన్స్ జడ్జి రాజగోపాల్ మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్



**ఖమ్మం /తల్లాడ మే 8 (అక్షరంన్యూస్):** జిల్లా నూతన ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ %డ% సెషన్స్ జడ్జి, ఖమ్మం జి. రాజగోపాల్ ని బుధవారం జిల్లా కోర్టులో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లు .